
దోడర్న నం2 తండాకు వేసిన బీటీ రోడ్డు



తెలంగాణ క్రీడా ప్రాంగణం

# ప్రగతి పథంలో గిరి పల్లెలు

- 'మా తండా మా పాలన'
- గిరిజనుల కల సాకారం చేసిన సీఎం కేసీఆర్
- కొత్త పంచాయతీల్లో అద్భుతంగా అభివృద్ధి
- సర్కారు కృషితో బీటీ రోడ్లు
- మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట
- ఆనందంలో గిరిజనులు


అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న దోడర్న నం3 తండా

కుభీర్, అక్టోబర్ 27 : తండాలంటే ఊరికి చివరన, ఎక్కడో కొండలు, గుట్టల్లో పడేసినట్లు ఉన్న చిన్నపాటి ఆవాస కేంద్రాలు. ఒకే రకమైన సంస్కృతీ, సంప్రదాయాలు కలగలిసిన వ్యక్తుల సమూహంతో ఏర్పడిన శ్రమైక జీవనం తండాల సొంతం. గిరిజన తండాల్లో ఏనాడు, ఏ పాలకులు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. అలాంటి తండాలు, గూడేలకు పాలన చేరువ కోసం సీఎం కేసీఆర్ గిరిజనుల కలను సాకారం చేశారు. మా పాలన.మా తండా అన్న నినాదంతో అధికార వికేంద్రీకరణ ఫలాలను తండాల గిరిజనులకు అందించారు.

**సీఎం కేసీఆర్ ఆలోచనలతో కొత్త చట్టం**

గిరిజన గ్రామాలు, తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తూ 2018, మార్చి 28న కొత్త చట్టం తెచ్చింది. ఈచట్టం ప్రకారం కొత్తగా తండాలు, గూడెలు గ్రామ పంచాయతీలుగా మారాయి. 2019లో పాలకవర్గాలు అధికారం చేపట్టాయి. ప్రస్తుతం గిరిజన గ్రామ పంచాయతీల్లో పాలన స్థానిక గిరిజనుల చేతుల మీదుగా అద్భుతంగా సాగుతున్నది. వారి అవస రాలను తీర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆది నుంచి పెద్ద ఎత్తున నిధుల ను కేటాయిస్తూ కొండంత అండగా నిలుస్తున్నది.

**మండలంలో మరో తొమ్మిది జీపీలు**

కుభీర్ మండలంలో తెలంగాణ ఏర్పడక ముందు గిరిజన జీపీలు కేవలం (డోడర్న, మార్లగొండ, సిర్పెల్లి, రంజని) నాలుగు మాత్రమే ఉన్నాయి. కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చట్టం తెచ్చి గిరిజన తండాలను జీపీలుగా మార్చారు. దీంతో మండలంలో మరో తొమ్మిది జీపీలు కొత్తగా ఏర్పడ్డాయి. బ్రహ్మేశ్వర్, వీరేగావ్, రంగశివుని తండా, పల్సి తండా, ఫకీరా నాయక్ తండా, కిషన్నాయక్ తండా, దావుజీ నాయక్ తండా, రాంనాయక్ తండా, బెల్గాం తండా దీంతో గిరిజన జీపీల సంఖ్య మండలంలో 13కు చేరింది. సర్పంచ్‌లు, ఎంపీటీసీలుగా గిరిజనులు ఎన్నికవడంతో పరిపాలన సౌలభ్యం ఏర్పడింది.

**పలు అభివృద్ధి పనులకు నిధులు..**

కుభీర్ మండలంలో కొత్తగా ఏర్పడిన గిరిజన జీపీలకు పక్కా భవనాలు, బీటీ రోడ్లు నిర్మించేందుకు, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ఈజీఎస్, ఐటీడీఏ ద్వారా నిధులను మంజూరు చేసింది. గిరిజన తండాలకు బీటీ రోడ్లు, తండాల్లో సీసీ రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, తాగు నీటి వసతి కల్పించింది. వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, క్రీడా ప్రాంగణాలు, రైతు వేదికలు, ఆరోగ్య ఉప కేంద్రాలు సైతం నిర్మిం చారు. దీంతో గిరిజనులు ఆనందం వ్యక్తమవు తున్నది.

### తండాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి..



తెలంగాణ ఏర్పడి కేసీఆర్ సీఎం అయ్యాక మాత్రమే గిరిజనులకు గుర్తింపు లభించింది. ఐటీడీఏ ద్వారా ఏడు జీపీ భవనాలకు నిధులు మంజూరయ్యాయి. ఇటీవల బీటీ రోడ్లకు సుమారు రూ.18 కోట్ల నిధులు ఆయా గిరిజన తండాల బీటీ రోడ్ల అభివృద్ధికి ఐటీడీఏ నుంచి ఎమ్మెల్యే మంజూరు చేయించారు. తండాల్లో గిరిజన ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ దేవీ ఆలయాలను దేవాదాయశాఖ నిధులతో నిర్మించారు. తొమ్మిదేండ్లలో సర్కారు కృషితో గిరిజన తండాల రూపురేఖలు మారాయి. .

**- జాదవ్ శంకర్, సర్పంచ్, (దావుజీ నాయక్ తండా)**

### ఇబ్బందులు తీరాయి..



మాది కొత్తగా ఏర్పడిన జీపీ. అందులో అనుబంధ గిరిజన తండా అయినా నిరుడు రూ.కోటి 20 లక్షల ఐటీడీఏ నిధులతో ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి మా తండా వరకు బీటీ రోడ్డు నిర్మించారు. తండాలో తాగునీరు, సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాలను కల్పించారు. అనాదిగా కాలిబాట తోనే కొనసాగిన గిరిజనులు నేడు ఇంటింటికీ బైక్‌లు తెచ్చుకుని దర్జాగా ప్రయాణం సాగిస్తున్నారు. 'మా తండా మా పాలన' నినాదం కల సీఎం కేసీఆర్‌తో సాకారమైంది. కేసీఆర్‌కు గిరిజనులు ఎప్పటికీ రుణపడి ఉంటారు.

**- జాదవ్ ప్రకాశ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు, బెల్గాం తండా(2)**

# విఠల్‌రెడ్డి హ్యాట్రిక్ సాధించడం ఖాయం


భైంసాటౌన్ : సిద్ధూర్‌లో ప్రచారం చేస్తున్న మండల ప్రజాప్రతినిధులు

తానూర్, అక్టోబర్ 27 : ఆరునూరైనా మూడో సారి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కానుగంగి పోతారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తొండాల, నంద్‌గావ్, సింగన్‌గావ్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలతో పంటలు ఎండి రైతులు అప్పులబాధతో ఆత్మహత్యలు చేసుకున్నారని, వారి బాధలు తీర్చిన సీఎం కేసీఆర్‌కు రైతులు రుణపడి ఉన్నారని తెలిపారు. ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్‌రావు పటేల్, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, చంద్రకాంత్ యాదవ్, గోవింద్ రావ్ పటేల్, సర్పంచ్‌లు పోసాని బాయిలస్మన్న, అబ్దుల్‌గనీ, పుండ్లిక్, ఎంపీటీసీ సిరిమొల్లా లక్ష్మణ్, భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిగంబర్ పటేల్, సొసైటీ డైరెక్టర్లు గంగాధర్, గజానంద్, నాయకులు సాయినాథ్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, సంతోష్ పటేల్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

**సిద్ధూర్‌లో..**

భైంసాటౌన్, అక్టోబర్ 27 : సిద్ధూర్ గ్రామంలో ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం మాజీ జడ్పీటీసీ సూర్యకాంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి సీఎం కేసీఆర్ అండగా ఉన్నారని తెలిపారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధిని విఠల్ రెడ్డి చేసి చూపించారని పేర్కొన్నారు. ఆయన వెంట మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**బ్రహ్మేశ్వర్‌లో..**

కుభీర్, అక్టోబర్ 27 : మండలంలోని బ్రహ్మేశ్వర్ గిరిజన తండాలో ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యేగా మూడో సారి విఠల్‌రెడ్డిని గెలిపించాలని నాయకులు గిరిజనులకు విజ్ఞప్తి చేశారు. గిరిజనులకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మరో సారి అశీర్వదించాలని కోరారు. దీంతో గ్రామంలోని గిరిజనులందరూ తమ మద్దతు బీఆర్ఎస్‌కేనని చేతులెత్తి గ్రామ కూడలిలో నినాదాలు చేశారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నీల అనిల్, వైస్ ఎంపీపీ మొహియుద్దీన్, సహకార సంఘం చైర్మన్ రేకుల గంగాచరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహాన్, ఎంకేఎస్ మండల అధ్యక్షుడు సిద్దంవార్ వివేకానంద, గడ్డం సంజీవ్, రాథోడ్ సుధాం, ఎస్కే అహ్మద్, బాబు, శేరి సురేశ్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**పలుచోట్ల..**

లోకేశ్వరం, అక్టోబర్ 27 : జోహర్‌పూర్, వాస్తాపూర్ గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ లలితా భోజన్న, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్ రావు, సర్పంచ్‌లు నర్సయ్య, కపిల్, సాయన్న, భీంరావు, ఎల్లన్న, దిగంబర్, ముత్తన్న, ఎంపీటీసీలు సాయా రెడ్డి, దత్తు గంగాధర్, బండి ప్రశాంత్, పీఏసీఎస్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సుదర్శన్ రెడ్డి, దడిగే రవి, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, భోజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజారెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


కుభీర్ : బ్రహ్మేశ్వర్‌లో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# మహారాజ్ సాతార్కర్‌కు నివాళి


మహారాజ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వార్ఖరీ భక్తులు

కుభీర్, అక్టోబర్ 27 : ప్రముఖ కీర్తన కారుడు బాబా మహారాజ్ సాతార్కర్ (89) గురువారం ముంబైలో కన్నుమూశారు. కాగా ఆయా గ్రామా లకు చెందిన వందలాది మంది వార్ఖరీ భక్తులు శోక సంద్రంలో మునిగి పోయారు. కుభీర్‌తో పార్డి(కే), వాయి, లింగి, పాంగ్ర, జాంగాంవ్, పల్సి తదితర గ్రామాల వార్కరీ భక్తులు, యువ కులు వాహనాల్లో అంత్యక్రియలకు ముంబై తరలి వెళ్లారు. పలు గ్రామాల్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు కుభీర్ సర్పంచ్ పానాజీ మీరా విజయ్‌కుమార్, పార్డి(కె) సర్పంచ్ ఆకుల గంగాధర్, వీడీసీ అధ్యక్షుడు బందెల శంకర్, పీఏసీఎస్ సీఈవో ఎగ్గం క్రాంతి కుమార్, తెలంగాణ శంకర్, దొంతుల శ్రీనివాస్, గంట రాములు, తిరుపతి, జీవన్, గౌర సాయినాథ్, మైస రాజు యువకులు ఉన్నారు.


తానూర్ : తొండాల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు